ఆంధ్రజ్యోతి

# పర్యాటకాభివృద్ధికి అవకాశాలెన్నో.. : కలెక్టర్



'మా కేరళ యాత్ర' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టరు బాబు.ఎ. పక్కన తోటకూర ప్రసాద్, ఈమని శివనాగిరెడ్డి, కొత్తపల్లి రవిబాబు, రవీంద్రనాథ్

**ఆంధ్రజ్యోతి, విజయవాడ :** కేరళ మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌కూ సుదీర్ఘమైన తీర ప్రాంతముందని, పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకుంటే విదేశీమారక ద్రవ్యం ఎక్కువగా ఆర్జించవచ్చని కలెక్టరు బాబు.ఎ తెలిపారు. 27వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో చలసాని ప్రసాద్ వేదికపై ప్రముఖ రచయిత ముత్తేవి రవీంద్రనాథ్ రచించిన 'మా కేరళ యాత్ర'ను మంగళవారం కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత కేరళ గురించి చెపుతుంటే తన ఇంట్లో ఉన్న అనుభూతికి లోనయ్యానన్నారు. మచిలీపట్నం నుంచి కొండపల్లి వరకు చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రదేశాలు ఉన్నాయని, బయట ప్రపంచానికి తెలియక పోవటం వల్లే పర్యాటకులు రావటం లేదన్నారు. విదేశీయులను ఆకర్షించేలా అమరావతి నిర్మాణంతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా ప్రాముఖ్యతను తెలిపే 12 నిమిషాల నిడివిగల చిత్రాన్ని రూపొందిస్తున్నామని, త్వరలో సీఎం విడుదల చేస్తారని తెలిపారు. ప్రజాసాహితి సంపాదకులు కొత్తపల్లి రవిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కల్చరల్ సెంటర్ సిఈవో ఈమని శివనాగిరెడ్డి పుస్తకాన్ని సమీక్షించారు. తానా మాజీ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ తొలి ప్రతిని స్వీకరించారు.